


మూడో ప్రపంచ యుద్ధం తెచ్చేందుకు ట్రంప్ కుట్రలు


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 18 మార్చి , 2026 | పేజీలు : 06


# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయ వంతం చేయాలని జిల్లాకలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం హుజూర్‌నగర్ మున్సిపా లిటి పరిధిలో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పోడి చెత్తను వేరు చేసి ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ వాహనాలకు క్రమం తప్పకుండా అందించాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపర్చడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుద్ధ్య కార్యక్రమా లను చేపట్టాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికా రులు, ప్రజాప్రతినిధులు ప్రజలు కలిసి పని చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ బాలి కల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, తాగునీరు, టాయిలెట్స్, వంటశాలను పరిశీలించి 6వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠం చది వించి, మ్యాథ్స్ చేయించారు. అలాగే విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. స్కూల్ ఆవ రణలో శిధిలావస్థలో ఉన్న స్కూల్ గదులను వాటి వివరాలను అడిగి తెలుసుకుని, వెంటనే దానిని తొలగించి సదనం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి కార్యాలయం శుభ్రంగా ఉంచుకోవాలి : ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రతి కార్యా లయ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని, ఫైల్స్, ఫర్నీచర్ క్రమ పద్ధతిలో పెట్టుకోవాలని జిల్లా కలె క్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళ వారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రభుత్వ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనికిరాని ఫర్నీచర్‌ను డిస్పోజల్ చేసుకోవాలని, అలాగే రన్నింగ్ ఫైల్స్‌ను, క్లోజింగ్ ఫైల్స్‌ను వేర్వేరుగా పెట్టుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అన్ని కార్యాలయ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూరగాయల మినీ కిట్లు,మినీ ట్రాక్టర్లను సద్వినియోగం

## నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఉద్యాన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మినీ ట్రాక్టర్లు,కూరగాయల మినీ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యా లయ ఆవరణలో ఉద్యాన రైతులకు సమీకృత ఉద్యాన మిషన్ కింద 40 శాతం సబ్సిడీపై 3 మినీ ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాగా జిల్లాకు 30 మినీ ట్రాక్టర్లు రాగా మొదటి విడతన ముగ్గురికి వీటిని అందజేశారు.అంతే కాక 1250 మంది ఉద్యాన రైతులకు ఒక్కొక్కటి రూ.550 విలువ చేసే 5 రకాల కూరగాయలు,ఆకుకూరల మినీ కిట్లను రైతులకు అందజేయను న్నారు. కాగా జిల్లాలోని 8 డివిజన్‌లోని ఉద్యాన రైతులకు అందించను న్నారు. వేసవిలో ఈ కూరగాయలు,ఆకు కూరలు పండించేందుకు రైతులకు అందించనున్నారు.రైతులు కూరగాయల మినీ కిట్లను, అలాగే మినీ ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. మినీ ట్రాక్టర్లతో పాటు,వాటికి అవసరమైన రోటవేటర్లు,నాగళ్ల వంటివి కావాలని ఉద్యాన రైతులు జిల్లా కలె క్టర్ తోకోరగా,వచ్చే ఆర్థిక సంవత్సరం వీటిని అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, ఉద్యాన అధికారి ఆనంతరెడ్డి ఉన్నారు.

**సూర్యఘర్ యోజనపై అవగాహన పెంచాలి:** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని ఎక్కువ మంది వినియోగించుకునేలా అవగా హన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం కలె క్టరేట్ వద్ద ప్రచార రథాన్ని ప్రారంభించారు.ఈ పథకం కింద గృహ వినియో గదారులు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే నెలకు ఆదాయం పొందవచ్చని తెలిపారు.1కిలోవాట్‌కు రూ.30వేల ఖర్చులో రూ.18వేల సబ్సిడీ లభిస్తుందని,23కిలోవాట్లకు మరింత లాభం ఉంటుందని చెప్పారు.నెలకు 360 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకుని, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇచ్చి నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయం పొందవ చ్చని పేర్కొన్నారు.గృహ విద్యుత్ కనెక్షన్ ఉన్నవారందరూ అర్హులని, సొంత రూఫ్‌టాప్ ఉండాలి, గతంలో సబ్సిడీ పొందకూడదని స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఏప్రిల్ 2న జరిగే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభల్లో పేర్లు నమోదు చేయాలని అధి కారులకు సూచించారు.

## నల్లగొండ బస్టాండ్‌లో

# ప్రయాణికుల తిప్పలు


### ..వసతుల లేమితో నరకయాతన!

### మంచినీరు కరువు -తిరగని ఫ్యాన్లు - ఉక్కపోతలో అలమటిస్తున్న జనాలు

### పట్టించుకోని ఆర్‌టిసి అధికారులు... ఆగ్రహంలో ప్రయాణికులు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోజూ వేలాది మంది ఈ బస్టాండ్ ద్వారా ప్రయాణం సాగిస్తున్నప్పటికీ,అక్కడి పరిస్థితులు మాత్రం దయనీయంగా మారాయి. ముఖ్యంగా ఎండాకాలం తీవ్రత పెరి గిన ఈ సమయంలో ఫ్యాన్లు పనిచేయకపోవడంతో బస్టాండ్‌లో గాలి ఆడక ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బస్సులు సమయానికి రాకపో వడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుండగా, కూర్చునేందుకు సరైన సదుపాయాలు లేకపోవడం మరింత కష్టంగా మారింది. పైగా,పైకప్పుకు వేలాడుతున్న ఫ్యాన్లు తిరగకపోవడంతో వేడి మరింత పెరిగి ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు తలపాగా, పైటకొంగులతో గాలిని ఊపుకుంటూ వేడిని తట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇంకా దారు ణమేమిటంటే బస్టాండ్‌లో తాగునీటి కొరత. దాహంతో అలమటిస్తున్న ప్రయాణికులకు సరిపడా మంచినీరు అందుబాటులో లేకపోవడంతో మిన రల్ వాటర్ కొనుగోలు చేయాల్సి వస్తోంది. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వేసవిలో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు కూడా ఈసారి కనిపించకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. బస్టాండ్ పరిసరాల్లోని మొక్కలు నీరు లేక ఎండిపోయి కనిపిస్తున్నాయి. మరోవైపు, అనాథ కుక్కలు బస్టాండ్‌లోకి ప్రవేశించి ప్రయాణికులకు భయం కలిగిస్తున్నాయి.ఆర్‌టిసి యాజమాన్యం మాత్రం ఈ సమస్యలను పట్టించుకోవడంలో విఫలమైందని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. తక్ష ణమే తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు,పనిచేయని ఫ్యాన్లను మర మ్మతు చేసి, భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**వసతులు లేక ప్రయాణం భారంగా మారింది:వల్కి వెంకటేశం**
మాట్లాడుతూ నల్లగొండ బస్టాండ్‌లో కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కనగల్ మండలం కురంపల్లి గ్రామానికి చెందిన ప్రయాణికుడు వల్కి వెంకటేశం వెంకటేశం తెలిపారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ప్రయాణికుల సంఖ్య పెరిగినా,తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు.ఫ్యాన్లు పనిచేయకపోవడం,తాగునీరు అందు బాటులో లేకపోవడం వల్ల ఎండ వేడిలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్క రించాలని కోరారు.








## ప్రతి ప్రయాణం సురక్షితం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని సిఎంఆర్ షాపింగ్ మాల్ ఉద్యోగులకు రోడ్డు నియామల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని, ఎక్కడ పడితే అక్కడ రోడ్లు దాటకూడదని వివరించారు. ట్రాఫిక్ పోలీసులు, షాపింగ్ మాల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యుత్ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/గుండాల;** షెడ్యూల్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు వ్యవసాయ దారులు 2025/26 యాక్షన్ ప్లాన్ పథకం కింద విద్యుత్ ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు మరియు సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ మరియు వ్యవసాయ సంబంధిత పరికరాలకు సంబంధించి అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుండి ఈనెల 17 నుండి 24 వరకు ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకోవాలని ఎంపిడివో చంఢీరాణి తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత పత్రాలను ఎంపిడివో కార్యాలయంలో అందజేయాలని అన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి, నేరవేర్చని హామీలను వెంటనే అమలు చేయాలని బిజేపి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు అన్నారు. బిజేపి రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి సూచనల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ శ్రవంతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు చిత్తలూరిసోమయ్య, కుక్కడపు లక్ష్మయ్య, నర్సింగ్ నాగ సైదులు, పగిడి రాధాకృష్ణ, గుగులోతు రాజునాయక్, యమగాని సాయి పాల్గొన్నారు.

## హామీల అమలులో విఫలం

**ప్రజాపక్షం/మునగాల:** ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజేపి మండల అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సరితకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, రణబోతు శ్రీనివాసరెడ్డి, సైదులు, గోవిందచారి పాల్గొన్నారు.



# మొండి బకాయిదారులపై చర్యలు తీసుకుంటాం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పన్ను చెల్లించని మొండి బకాయిదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పురపాలక పరిధిలోని 26518 ఎసెస్‌మెంటర్లకు గాను 12209 ఎసెస్‌మెంట్ల బకాయిలు అప్‌టుడేట్ ఉన్నాయన్నారు. 14309 భవనాలు, ఇండ్లకు సంబందించిన పన్ను బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. ఆర్ధిక సంవత్సరానికి ఆస్తి పన్ను డిమాండ్ రూ.9.55కోటుల ఉండగా ఏరియర్స్‌తో కలిపి ఆస్తి పన్ను బకాయిలు రూ.20.53కోట్లకు చేరిందన్నారు. కొందరు యజమానులు ఏండ్ల తరబడి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగించడం సరికాదన్నారు. ఎన్‌టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని 88 దుకాణాలకు గాను పన్ను డిమాండ్ రూ.75.54 లక్షలు ఉండగా రూ.41.56లక్షలు వసూలు జరిగిందని రూ.33.98కోట్ల బకాయిలు ఉన్నట్లు వివరించారు. రెండు మూడు పర్యాయాలు సాధారణ నోటీసులు పంపినా ఖాతరు చేయని యజమానులకు రెడ్ నోటీసులు జారీ చేశామని, పండుగల అనంతరం పన్ను చెల్లించని ఆస్తులను నిబంధనల మేరకు జప్తు చేస్తామని తెలిపారు. పన్ను వసూళ్లలో ప్రగతి సాధించకుంటే 15వ ఆర్ధిక సంఘం నిధులు కోల్పోతామని, తద్వారా పట్టణాభివృద్ధి జరగదన్నారు. పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.

# పిల్లల మరణాల నివారణకు ముందస్తు చర్యలు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** చిన్నపిల్లల మరణాలకు గల కారణాలను ఆదిలోనే గుర్తించి, నివారించదగ్గ మరణాలు సంభవించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాదగిరిగుట్ట, సారాజిపేట , రాజపేట మండలాల పరిధిలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లల మరణాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ స్థాయి అధికారులకు , సిబ్బందికి పలు కీలక శిశు మరణాలకు దారితీసే ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్యం అందించాలి. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తల్లీబిడ్డల ఆరోగ్యంపై నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో యాదగిరిగుట్ట, సారాజిపేట, రాజపేట మండలాలకు చెందిన ప్రభుత్వ వైద్యులు, సూపర్వైజర్లు, హెల్త్ సిస్టర్లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామంలో మంగళవారం పశు సంవర్ధకశాఖ, పశుగణాభివృద్ది శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరాన్ని సర్పంచ్ లిల్లీ గణేష్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ఉచిత పశు వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పశువులకు అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, గర్భకోశ వ్యాధి పరీక్షలను చేయించాలని తెలిపారు. పశువైద్యాధికారి డా. యాకుబ్ ఆధ్వర్యంలో సుమారు 284 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, 48 పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సరిత మచ్చగిరి, గోపాల మిత్ర సూపర్‌వైజర్ భానుచందర్, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాల మిత్రలు గోవింద్, కృష్ణ, శేఖర్, శ్రీను, నరేష్, వార్డు సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవో అగ్గిరాములు, ఎస్ఐ తేజం రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తిలకించి విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, సర్పంచ్ ఐలయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడా విద్యార్థులకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల లోని 15 మంది విద్యార్థులు ఇటీవల ఆల్ ఇండియా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆఫ్ ది డెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన ఈనెల 21 నుండి 23 వరకు గుజరాత్‌లో జరగనున్న జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఖర్చులకు నిమిత్తం పాఠశాల నిర్వాహకులు కేఎంపి హెల్పింగ్ హ్యాండ్స్‌ను సంప్రదించడంతో వారు మంగళవారం రూ. 20వేలను కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజు చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ఏరుకొండ రాము, కూన భానుచందర్, ఎస్‌వి గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ నిర్వాహకులు సైదులు పాల్గొన్నారు.





## ఎంజియులో పిజి మూడవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎంజియూ పరిధిలోని పిజి మూడవ సెమిస్టర్ ఫలితాలను మంగళవారం ఎంజీయూలో ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సి ఓ ఈ జీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పరీక్షలకు మొత్తం 10,92 మంది విద్యార్థులు హాజరు కాగా, 821 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు పేర్కొన్నారు. 24 మంది విద్యార్థులు ప్రమోట్ కాగా 246 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో అనుతీర్ణులైనట్లు తెలిపారు. ఈ ఫలితాల పూర్తి వివరాలు ఎం జి యు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజియు రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజి రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, పర్సనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్ ప్రవళిక,డాక్టర్ కళ్యాణి, డాక్టర్ బిక్షమయ్య పాల్గొన్నారు.

## ముస్లింలకు కాంగ్రెస్ అండ



**ప్రజాపక్షం/ మోటకొండూరు :** ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ అన్నారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలో ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ ఉప సర్పంచ్ వంగాల నిఖిత మహేందర్, 3వ వార్డు మెంబర్ వంగపల్లి సౌందర్య మహేందర్, 7వ వార్డు మెంబర్ బుగ్గ సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమురయ్య పాల్గొన్నారు. మోటకొండూర్ మండలంలోని తేర్యాలలో సర్పంచ్ మంత్రి లత స్వామి ముస్లిం సోదరులకు బీర్ల పౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణి చేశారు. మాటూర్ సర్పంచ్ జేన్నే సిద్దులు సమక్షంలో బీర్ల పౌండేషన్ ఆధ్వర్యంలో సరపరా అయిన ముస్లిం సోదరులకు రంజాన్ తోపా కిట్లు అందజేశారు.

## చంద్రమౌళి మృతిపట్ల సంతాపం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీజేపీ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ చెరుపల్లి చంద్రమౌళి(80) అనారోగ్యంతో మృతిచెందారు. మూత్ర పిండాల సమస్యతో చికిత్స బాధపడుతూ చికిత్స పొందుతున్న చంద్రమౌళి సోమవారం సాయంత్రం తీవ్ర అస్వస్థతకు గురి కాగా మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌లోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతిచెందారు. ఆయన పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన మృతి పట్ల వివిద పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విద్యావంతులు సంతాపం తెలిపారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం పార్టీ నాయకులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడలో ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, ఏరియా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలను మెరుగుపరచాలని, ఆరోగ్య శ్రీని వర్తింప చేయాలని, ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, నూకల జగదీశ్చంద్ర, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



## స్నేహితుడి జ్ఞాపకార్థం పాఠశాలకు సహాయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేవరకొండ చైతన్య విద్యాలయంలో 2012 పదవ తరగతి బ్యాచ్‌లో కలిసి చదువుకున్న స్నేహితులలో ఇటీవల కేశమోని మణి రత్నం గౌడ్ అకాల మరణం చెందాడు. మణిరత్నం గౌడ్ జ్ఞాపకార్థంగా తోటి మిత్రులందరూ కలిసి మండల పరిధిలోని కేశ్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో గల సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల విద్యార్థులకు రూ. 6500, ఒక క్వింటాల్ బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో నక్క అన్వేష్‌యాదవ్, కంబాల పల్లి అఖిల్, సోఫియాన్, సురేందర్, భరత్, సాయికుమార్, పున్న అభిలాష్, యశ్వంత్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సేవలో సర్పంచ్ దీప్‌లాల్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** గ్రామ సేవలో గౌరికుంట తండా సర్పంచ్ తన వంతుగా గ్రామంలోని సఫాయి కార్మికులతో కలిసి తాను కూడా వీధులను శుభ్రం చేసి, నీటితో పరిశుభ్రం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ దీప్‌లాల్‌నాయక్ మాట్లాడుతూ తనకు ప్రజా సేవ అంటే ఇష్టం అని అందుకే తాను కూడా గ్రామానికి సంబంధించిన పనులలో అప్పుడప్పుడు పాల్గొంటూ సేవ చేస్తానని అన్నారు. గ్రామంలో ఎండా కాలం దృష్ట్యా ఎలాంటి నీటి సమస్యలు ఎదురవ్వకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తండాలో ఎవరైన ఆడ పిల్లలు పెండ్లి చేసుకున్నట్లయితే రూ. 5వేల నగదును కానుకగా అందజేస్తున్నట్లు తెలిపారు.

## ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/రామన్నపేట:** శ్రీ పార్వతి శంకర స్వామిగుట్ట పైన మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీపార్వతి శంకర స్వామి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఇంద్రపాలనగర గ్రామ ప్రజలపై పాడి పంటలపై పశు సంపదపై ఉండాలని ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల జయసుధస్వామి, సింగణబోయిన గణేష్ యాదవ్, రాజన్నగారి రమేష్, ఆలయ అధ్యక్షులు సింగణబోయిన పాండరి యాదవ్, జోగు నర్సింహా, మర్రి శంకర్, మారసని శ్రీను పాల్గొన్నారు.

## యాదయ్య మృతికి సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కొండ యాదయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు.పరామర్శించిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు,నాయకులు ఒంటెపాక కృష్ణ ఉన్నారు.

# చండూరులో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** రెవిన్యూ డివిజన్ కేంద్రమైన చండూరులో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంను ఏర్పాటు చేయాలని ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధర్యంలో చండూరు ఆర్డీవో శ్రీదేవికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి మాజీ జిల్లా అధ్యక్షుడు నల్పరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయం చండూరులో లేకపోవడం వలన కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మిక రంగంలో పని చేసే కార్మికులు వారి గుర్తింపు కార్డుల కొరకు అదే విధంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి వచ్చే వివిధ సంక్షేమ పథకాల గురించి తరుచుగా ఏ ఎల్ ఓ కార్యాలయానికి వెల్లుతున్నందున



చండూరులో ఎ ఎల్ ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దోటి వెంకన్న, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేష్, ఎఐటియుసి మండల కార్యదర్శి జెల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి



**ప్రజాపక్షం/చండూరు:** 28 ఫిబ్రవరి నాటికి కొత్త పట్టాదారు పాస్‌బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం కలిగి ఉన్న రైతులు రైతు బరోసా పథకం రోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి చంద్రిక మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు ఫారంను పూర్తిగా నింపి భూమి పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ , ఆధార్ కార్డు జీరాక్స్ , బ్యాంక్ ఖాతా బుక్ జీరాక్స్ లను రైతు భరోసా దరఖాస్తు ఫారం కు జతచేసి సంబంధిత ఏఈఓకు గాని మండల వ్యవసాయాధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని పుల్లెంల గ్రామ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకంలో భాగంగా సేంద్రీయ వ్యవసాయంపైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు ఒక బ్యాగ్ , చిన్న గైడ్ , పెన్ను, టోపి ,క్యాలెండర్ వంటివి కలిగిన రైతు కిట్లు , భూసార కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల గ్రామ సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్, ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , ఏఓ చంద్రిక , ఏఈఓ పవన్ , రైతులు బిఎస్ రెడ్డి, పాలకూరి రాములు , శేఖర్ రెడ్డి, రాఘవేందర్ పాల్గొన్నారు.

# ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జివి రమేష్ అన్నారు.మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పథకాలను టీకాలను సకాలంలో మారుమూల గ్రామాల్లో ఉన్న పశువులకు వేయాలని అన్నారు. ప్రస్తుతం ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాలను అన్ని మండలాల్లో నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు క్యారమ్స్,చెస్,మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించారు.అనంతరం మహిళా ఉద్యోగులను ఆత్మీయంగా సత్కరించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీఅసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్, కార్యదర్శి జానీ పాషా,అసోసియేట్ ప్రెసిడెంట్ సుజాత,ట్రెజరర్ నాగరాజు,సభ్యులు సైదులునాయక్,జీవన్, ఎల్లేష్ ,నవీన్,అనిత లక్ష్మణరావు,నిర్మల, శ్రావ్య,జ్యోతి, లత,రాధిక,శివ నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ పైప్‌లైన్ కోసం రోడ్డు తవ్వి వదిలేశారు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని 47వ డివిజన్ సతీష్ నగర్‌లో ఆంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న సిమెంట్ రోడ్డు ప్రజలకు సమస్యగా మారింది. వాటర్ పైప్‌లైన్ పనుల కోసం కాంట్రాక్టర్ రోడ్డు తవ్వి వదిలేయడంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తవ్విన రోడ్డును తిరిగి సరిచేయకపోవడంతో సిమెంట్ రాళ్లు ఎత్తిపోతలుగా ఉండి ప్రజలు కింద పడిపోతున్నారు.ముఖ్యంగా చీకటి సమయంలో ఆ రోడ్డులో వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నారు.స్కూల్ పిల్లలు,వృద్ధులు ఈ రోడ్డు వల్ల ప్రమాదాలకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పైప్‌లైన్ పనులు ప్రారంభించి నెలలు గడిచినా కాంట్రాక్టర్లు,మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో సతీష్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తవ్వి వదిలేసిన రాళ్లను తొలగించి రోడ్డు సవ్యంగా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## సమస్యల పరిష్కారమే ఎజెండా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజా సమస్యల పరిష్కారమే తన ముందున్న ఎజెండా అని 25వ వార్డు కౌన్సిలర్ ఆడావత్ మనోజ్ అన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న పనులను మంగళవారం పరిశీలించిన కార్మికులకు మెరుగైన పారిశుద్ధ్యంకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తానన్నారు. కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, విద్యుత్ సరఫరా, రోడ్ల సౌకర్యం కల్పనకు ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతానన్నారు. అనునిత్యం ప్రజలు అందుబాటులో ఉండి వారి సమస్యలను అడిగి తెలుసుకోని అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.లు 5లక్షలతో మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ పుల్లెంల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , వార్డు సభ్యులు నకిరెకంటి రాజు, బాలరాజు, మల్లమ్మ, బొడ్డు సైదులు , పంచాయితీ కార్యదర్శి ప్రభువర్ధన్ పాల్గొన్నారు.

## శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/రామన్నపేట** :రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి పార్వతి అమ్మవారికి శంభులింగేశ్వర స్వామికి ఘనంగా కళ్యాణం నిర్వాహించారు. స్వామి వారికి వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ ఇంటి నుండి ఊరేగింపుగా వచ్చి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. 200102 పదవ తరగతి బ్యాచ్ అన్నప్రసాధ వితరన కార్యక్రమం నిర్వహించారు. జంగి రెడ్డి టీం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎడ్ల శిల్పా మహేందర్ రెడ్డి, దంపతులు గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు చేసుకోండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతు భరోసా 202526 యాసంగి సీజన్‌కు గాను రైతు భరోసాకై దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్ మంగళవారం తెలిపారు. గతంలో పాస్ బుక్ పొందినప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భరోసా కోసం ఏఈవోను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతోపాటు భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జీరాక్స్‌లను గ్రామ రైతు వేదికలో గాని ఏవో కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/రామన్నపేట :** తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా ఉన్నందున గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ రద్దు చేయాలని అనేక సమస్యల పైన పోరాటాలు చేయకుండా ముందస్తు అరెస్టు చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షం, రామన్నపేట మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్యను ముందస్తు అరెస్టు చేశారు.

## పార్లమెంట్ భవన ముట్టడిలో జర్పుల లక్ష్మీ



**ప్రజాపక్షం/డిండి;** ఢిల్లీలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ భవన ముట్టడిలో మంగళవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిన మోడీ ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ ఖాలీద్, కో ఇంచార్జీ భవ్య, జైస్వాల్, రోహిణి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్‌గా శ్వేత నియమాకం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ విద్యార్థుల మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటై న కౌన్సిలింగ్ సెంటర్ సెంటర్‌కు కోఆర్డినేటర్‌గా మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ సూరం శ్వేత,కౌన్సిలర్ గా డాక్టర్ ఏ అరవింద్‌ను నియమిస్తూ రిజిస్టార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలం పాటు విద్యార్థుల మానసిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను కౌన్సిలింగ్ సదుపాయాలను ఈసెంటర్ ద్వారా కల్పించానున్నట్లు కోఆర్డినేటర్ తెలిపారు.వారి జ్ఞాపకం పట్ల అధికారులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

**ప్రజాపక్షం/కోదాడ:** పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ కూడదని ట్రాఫిక్ ఎస్ఐ బైరెడ్డి అంజిరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోదాట పట్టణ మసీదు సెంటర్ వద్ద ట్రాఫిక్ నియమాల పట్ల రోడ్డు ప్రమాద నివారణ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని కోరారు.



# బత్తాయి మార్కెట్‌ను సిద్ధం చేయాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రానున్న బత్తాయి సీజన్ కు ఎస్ఎల్‌బిసి వద్ద ఉన్న బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఉద్యాన,మార్కెటింగ్ శాఖలెస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం అయన తన చాంబర్‌లో బత్తాయి మార్కెట్ పై ఉద్యాన,మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో బత్తాయి పంట,బత్తాయి వెరైటీలు, ఉత్పత్తి, విస్తీర్ణం, దిగుబడులు, బత్తాయి సాగు చేస్తున్న రైతులు,బత్తాయి కొనుగోలు చేస్తున్న ట్రేడర్లు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కొండమల్లేపల్లిలో నిర్వహించిన బత్తాయి రైతుల సమావేశంలో బత్తా యి రైతులు తీసుకువచ్చిన పలు విషవలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బత్తాయి మార్కెట్ రైతులకు అందుబాటులో లేనందున ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు బత్తాయి రైతులను మోసం చేస్తున్నారని, బత్తాయి రైతులు సైతం మార్కెట్ సౌక ర్యం కల్పించాలని సమావేశంలో గుర్తు చేసిన విషయాన్ని ప్రస్తావించారు.ఏప్రిల్ ఒకటి నుండి బత్తాయి రైతులందరికీ లైసెన్స్ తీసుకునేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిం చి అవగాహన కల్పించాలని చెప్పారు. వచ్చే సీజన్లో బత్తాయిని ఇక్కడే కొనుగోలు చేసేందుకు బత్తాయి మార్కెట్ ను సిద్ధం చేయాలని చెప్పారు.అలాగే బత్తాయిని కొనుగోలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న రైతు ఉత్పత్తి సంస్థ చురుకుగా పాల్గొనేలా చేయాలన్నారు. బత్తాయి మార్కెట్ అనుసంధానం తో పాటు, అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, బత్తాయి కొనుగోలుకు అవసరమయ్యే పరికరాలన్నింటిని ముందే సిద్ధం చేసి ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులు ట్రేడింగ్ లైసెన్స్ ఉన్నవారికే బత్తాయి అమ్మే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు.అలాగే మేలు రకం బత్తాయిని సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి,మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ట్రేడర్ అబిద్ అలీ, ఎఫ్ పిఓ వంశీకృష్ణ తదితరులు హాజరయ్యారు.

# ఉపాధి హామీ మండల సామాజిక తనిఖీ



**ప్రజాపక్షం/డిండి;** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డిండి మండలం 15వ విడత సామాజిక తనిఖీ (ప్రజా వేదిక) మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి ఎస్డి వెంకన్న సమక్షంలో నిర్వహించారు. ఈసామాజిక తనిఖీ142024 నుండి 3103 2025 వరకు నిర్వహించిన ఉపాధి హామీ 604 పనులకు సంబంధించి మండల సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈసామాజికి తనిఖీలో ముఖ్య అతిధిగా డిఆర్‌డివో పిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఉపాధి హామీలు కూలీల వేతనాలు 5,34,14,796 రూపాలయ ఖర్చు చేయడం జరిగిందని ఉపాధి హామీలు మెటిరియల్ సంబంధించి 11,92,794 రూపాయలు వాడినట్లు తెలిపారు. మొత్తంగా ఉపాధి హామీలు 202425 సంవత్సరానికి సంబంధించి 54,67,590రూపాలయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ విభాగంలో సిసి రోడ్ల పనులకు సంబంధించి 57 పనులు జరిగాయని అందుకు కూలీలకు గాను వేతనాలు 44,645 రూపాయలు ఖర్చు చేయగా మెటిరియల్ ఖర్చు 3,79,21,945 రూపాయలు ఖర్చు చేశారు. మొత్తంగా సిసి రోడ్ల నిర్మాణానికి మెటీరియల్ కూలీలకు 3,79,66,590 రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈసామాజిక తనిఖీలో ఐదుగురు టెన్నికల్ అసిస్టెంట్లు తప్పిదాలకు గాను 75వేలు రికవరీకి ఆదేశించినట్లు ఎంపిడివో వెంకన్న తెలిపారు. ఈ సామాజిక తనిఖీలో డివివో శర్మ, ఏపిడి బాలకృష్ణ, అంబుడ్స్‌మెన్ ఘోరి, ఎంపిడివో వెంకన్న, ఏపివో శ్రీనివాస్, ఎస్ఆర్పిలు కాశన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'దావతే ఇఫ్తార్' ఘనంగా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ,ఐక్యతను పెంపొందించే పవిత్ర పండుగ అని జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్ అభివర్ణించారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లగొండలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దావతే ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ఇఫ్తార్ విందులో పాల్గొని సౌహార్దాన్ని చాటారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి,వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,డిప్యూటీ మేయర్ ఆమెర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్లగొండ డిఎస్‌పి కె. శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్‌పి శ్రీనివాసరావు, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు, సిఐలు,ఆర్ఐలు,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతలో రాజీపడొద్దు



**ప్రజాపక్షం/అర్వపల్లి :** విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తహాశీల్దార్ భాషపాక శ్రీకాంత్ అన్నారు. అర్వపల్లిలోని కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వచేసిన సరుకులను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినీలతో మాట్లాడి లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు రామరాజు, జలంధర్ రావు, పాటి వెంకట్‌రెడ్డి, ఎస్ఓ నాగరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నోడల్ అధికారిగా డాక్టర్ తిరుమల నియామకం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆన్‌లైన్ విధానములో దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న వివిధ కోర్సుల ఆన్‌లైన్ వేదిక మూక్స్ స్వయం ఎంజియు నోడల్ అధికారిగా డాక్టర్ ఎమ్ తిరుమలను నియమిస్తూ మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య అంజిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈకేంద్రం ద్వారా విద్యార్థులకు వివిధ విశ్వవిద్యాలయాల్లో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను తెలియపరచడం ఎంజియు అధ్యాపకులు ద్వారా కొత్త కోర్సుల రూపకల్పనకు కృషి చేయనున్నట్లు నోడల్ అధికారి డాక్టర్ తిరుమల తెలిపారు. వారి నియామకం పట్ల ప్రిన్సిపాల్ ఆచార్య వసంత అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** నాంపల్లిలోని ఒక గోదాంలో జరిగిన ఊహించని షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో తన ఇద్దరు చిన్నారులను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న పదో తరగతి మిత్రుడు తోకల యాదయ్యకు అతని తోటి విద్యార్థులు అండగా నిలిచారు.తమ స్నేహితుడి కుటుంబానికి జరిగిన ఈ తీరని నష్టాన్ని చూసి చలించిపోయిన పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని సేకరించి యాదయ్యకు అందజేశారు.చదువుకున్న రోజుల్లో ఏర్పడిన స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకూడదని,ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడమే నిజమైన స్నేహమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## సర్టిఫికెట్స్ అందజేసిన ప్రిన్సిపల్



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి మార్చి 4 వరకు జీవన నైపుణ్యాలు , ఆశావాహ దృక్పథం అనే అంశంపై నిర్వహించిన సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసుకున్న విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖానం అభినందించి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కొమ్ము నరేష్, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ఎం.అనిత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.చిన్నబాబు, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ నీలిమ, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ రవీందర్, ఏవో జి.కరుణాకర్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ వెంకట్ గౌడ్, డాక్టర్ కిషన్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన వన్ టైం ఛాన్స్ పరీక్షలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** డిగ్రీ ఇయర్‌వైస్ వన్ టైం ఛాన్స్ పరీక్షలు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని ఓల్డ్ విద్యార్థులకు మంగళవారం నల్లగొండలోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ కేంద్రంలో ప్రారంభమయ్యాయి.ఈ పరీక్షలకు మొత్తం 355 మంది విద్యార్థులు నమోదు కాగా,అందులో 335 మంది హాజరయ్యారు. మిగతా 20 మంది గైర్హాజరయ్యారు.ఈపరీక్ష కేంద్రాన్ని విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి,అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ జి లక్ష్మీప్రభ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలను ప్రశాంతంగా,సజావుగా రాయాలని వారు సూచించారు.





## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాపక్షం/నకిరేకల్ (శాలిగౌరారం) : అనుమానస్పద రీతిలో యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని పెర్కకొండారం గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున మండల పరిధిలోని పెర్క కొండారం గ్రామ శివారులో జాతీయ రహదారి365పై వంగమర్తి గ్రామానికి చెందిన మల్లెపొ(25)శ్రీకాంత్ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాడు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం ఆ యువకుడి మృదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీటి సమస్య పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం /రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలోని బోగారం గ్రామంలో వేసవికాలం సమీపిస్తున్న కారణంగా గ్రామ సర్పంచ్ కూనూరుసాయికుమార్ గౌడ్ గ్రామ ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ఉండడం కోసం కొత్త మోటార్లను ఇప్పించడమే కాకుండా పాత మోటర్లను రిపేరు చేయించి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్,వార్డ్ మెంబర్లు వనం అందాలు యాదగిరి,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశ చికిత్స

ప్రజాపక్షం/డిండి; జిల్లా పశు గ్రామీణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డిండి మండలంలోని ఎర్రారం గ్రామ పంచాయతీ లో పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరం నందు ఎదకురాని పశువులకు ఎద పరీక్షలు, చూడి నిర్ధారణ పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం అవసరమైన పశువులకు ఉచిత మందులను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా. నాగయ్య, సర్పంచ్ సలహాదారు లక్ష్మయ్య, డిఎల్డిఏ సిబ్బంది బాలరాజు, గోపాల మిత్రలు మహేష్, శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, పాడి రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఓంకారం రాజీనామా



ప్రజాపక్షం/చండూరు: చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న ఉడుతపల్లి గ్రామానికి చెందిన కొరిమి ఓంకారం మంగళవారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఓంకారం మాట్లాడుతూ తన వ్యక్తి గత కారణాల చేత రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

# సాగర్‌లో స్ఫూర్తిదాయకంగా 10కే రన్..



ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్‌లో ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా యాక్షన్99 కార్యక్రమానికి మంగళవారం శుభారంభం జరిగింది. సాగర్ ప్రాజెక్టు ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో నిర్వహించిన 10కే రన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పైలాన్ పిల్లర్ వద్ద ప్రారంభమైన ఈ రన్ లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు కొనసాగింది. ప్రత్యేక రక్షణ దళ అసిస్టెంట్ కమాండెంట్ డీవీ భాస్కరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు ఈ రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యాక్షన్99 ప్రణాళికలో భాగంగా ప్రతి వారం ఒక సేవా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అనాథ పిల్లలు మరియు పేదలకు దుస్తుల పంపిణీ,ఆహార పదార్థాల అందజేత వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సాగర్ జెన్కో ఎస్పీఎఫ్ విభాగం,ప్రాజెక్టు భద్రతా విభాగం,మిర్యాలగూడ యూనియన్ బ్యాంక్ కరెన్సీ చెస్ట్ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ



ప్రజాపక్షం/నకిరేకల్ :పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ రామకృష్ణ మాత్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి,ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్ప ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.విద్య అనేది ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం కలిగిస్తాయని పేర్కొన్నారు. సైకిళ్ల ద్వారా విద్యార్థులు పాఠశాలకు సులభంగా చేరుకుని తమ విద్యాభ్యాసాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సేవా సంస్థ ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి గణేష్‌కు తెలంగాణ సారస్వత పరిషత్ ధర్మనిధి పురస్కారం



ప్రజాపక్షం/సూర్యాపేట : తెలంగాణ సర్వసత పరిషత్ ఆడిటోరియంలో మంగళవారం పెద్దిరెడ్డి గణేష్‌కు తెలంగాణ పరిషత్ ధర్మనిధి పురస్కార ప్రధానం జరిగింది. ఈ పురస్కారం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ చంద్రరావు, పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, కార్యదర్శి ఆచార్య జై చెన్నయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలు ప్రముఖ కవులు డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, తిరుమల రామచంద్ర పాల్గొన్నారు. పరిషత్ సభ్యులు రింగు రామ్మూర్తి నిర్వహణలో ఉగాది పురస్కార ప్రధాన ఉత్సవం ఆధ్యాత్మిక పండుగలా కొనసాగింది. అవార్డు గ్రహీత గణేష్ మాట్లాడుతూ ఈ అవార్డు మనం వికాస వేదిక సభ్యులకు, తనను ప్రోత్సహించిన బ్యాంకు కార్యవర్గం మిత్రులకు ముఖ్యంగా సూర్యాపేట ప్రజలకు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మనం వికాస వేదిక కార్యదర్శి డిఎస్వి శర్మ, బోనగిరి భాస్కర్, భువనగిరి రాజు, పోతుగంటి శ్రవణ్ పాల్గొన్నారు.

# రెడ్డి గర్జన ఉగాది పురస్కార అవార్డుకు భాస్కర్‌రెడ్డి ఎంపిక



ప్రజాపక్షం/డిండి; నల్గొండ జిల్లా గుండ్లపల్లి మండలంలోని మారుమూల గ్రామంలో జన్మించిన చింతలపూడి భాస్కర్‌రెడ్డి ప్రజలకు సేవా దృక్పథంతో ఇండస్ట్రియల్ రంగంలో రాజకీయ రంగంలో విశిష్ట సేవలందించినందుకు రెడ్డి గర్జన ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని పరిణయ కన్వేన్షన్ హాల్‌లో ఉగాది పురస్కారం అవార్డును అందుకున్నారు. చింతలపూడి భాస్కర్‌రెడ్డి విద్యార్థి దశలోనే ఉద్యమ జెండా ఏబీవీపీ విద్యార్థి ఉద్యమంలో పని చేస్తూ ఒక వైపు చదువు పోరాటాన్ని ఎంచుకొని చిన్న తనంలోనే చదువుతూ పోరాడు చదువకై పోరాడు అనే నినాదంతో శాంతి అభ్యుదయ శాస్త్రీయ విద్యా విధానంపై విద్యా రంగ సమస్యల సాధన కోసం ఎబి ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించి రాజకీయ రంగ ప్రవేశం చేసిన భాస్కర్‌రెడ్డి మొదటి నుండి రాజకీయాల్లో సైతం సేవా దృక్పథంతో తన వెన్నంటి ఉండే వారికి ప్రజలకు తనదైన శైలిలో సహకారం అందించాలని మొరవడితో భాస్కర్‌రెడ్డి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.

## కెసిఆర్, శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్‌పురం గ్రామం నుండి బునాదిగాని చెరువు నుండి గోదావరి జలాలు అలుగు పోస్తున్న సందర్భంగా ఈ ప్రాంత రైతులు మండల పార్టీ జిల్లా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

ప్రజాపక్షం/కోదాడ: ఫిట్నెస్ చార్జీల పేరిట 15 ఏళ్లు దాటిన లారీలకు రూ.30వేల వరకు వసూలు చేయడాన్ని నిరసిస్తూ కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలానీకి కలిసి కోరారు. మంగళవారం గుడిబండ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఎంవిఐ కార్యాలయానికి వెళ్లి హైకోర్టు స్టే అర్డర్ ఉత్తర్వుల కాఫీని అందజేశారు. పక్క రాష్ట్రాల్లో ఉన్నట్లుగా కేవలం రూ.1000 మాత్రమే ఫిట్నెస్ చార్జీలు వసూలు చేయాలని వారు కోరారు. రవాణ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను సడలించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ కోదాడ అధ్యక్షులు తూనం కృష్ణ, సెక్రటరీ యలమందల నర్సయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, నాగేశ్వరరావు, నరసరాజు, శ్రీను, ప్రభాకర్, కనగాల, గౌస్‌జాని, బాబా పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



ప్రజాపక్షం/సూర్యాపేట : మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం కొత్త బస్టాండ్ మదీనా మసీద్ వద్ద ముస్లింలకు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు సూర్యాస్తమయం తర్వాత ఉపవాసాన్ని రోజా విరమించే సాయంత్రపు భోజనాన్ని ఇఫ్తార్ విందు అంటారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్‌రెడ్డి, జహీర్, పిఆర్‌టియు నాయకులు బొలికొండ కోటయ్య కందుకూరి శివశంకర్, పప్పు వీరబాబు, రామలింగారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## బిసిల పట్ల మంత్రి చిన్నచూపు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీసీల పట్ల చిన్న చూపు మార్చుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జగ్గారెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయితే వంద సీట్లు గెలుస్తామని, కాంగ్రెస్ బలంగా పుంజుకుంటుందని అనడం ఆయనకున్న కులపిచ్చి, బీసీల పట్ల చిన్న చూపేనన్నారు. ఆయన మాటలు బీసీ పీసీసీ అధ్యక్షుడిని అవమానించడమేనన్నారు. బీసీ వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు అయితే ఓర్వలేక పోతున్నారని అన్నారు. బీసీ బిడ్డ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలోనే రెండు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో 80శాతం కు పైగా గెలిపించి మహేష్ కుమార్ గౌడ్ తన సత్తాచాటారని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బీసీలంటే మొదటి నుంచి చిన్నచూపేనన్నారు. వెంటనే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

## సాయం కోసం ఎదురుచూపు



ప్రజాపక్షం/నందికొండ: నాగార్జునసాగర్‌కు చెందిన యువ క్రికెటర్ సైదాచారి తీవ్ర కాలేయ,ఉదర సంబంధ వ్యాధితో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతుందని, దాదాపు రూ.5 లక్షల వ్యయం అవుతుందని వైద్యులు తెలిపారు.అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన ఆయనకు సహాయం అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. విబియన్ ఫౌండేషన్ ప్రతినిధి దాసరి నినన్ రూ.10వేలఆర్థిక సాయం అందించారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.